16.6.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి 67 సంచిక 24 విడిప్రతి రూ. 2.00

Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి


యూనిఫారం వస్త్రములు



అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు మిల్లు ధరలకే లభించును.

విమల్ జంక్షన్

కాపువీధి నెల్లూరు - 1 ఫోన్: 25420


# ఆంధ్ర పై పివి అలిగినట్లు లెక్కా?

కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో ఆంధ్ర నాయకులందరినీ విస్మరించడం రాజకీయ పరిశీలకులకు విస్మయం కల్గించింది. పివి అంతర్యం ఏమిటనే అంచనాకు ఎవరూ రాలేక పోతున్నారు.

**కోట్ల, వైఎస్, జనార్దనరెడ్డిలు ముగ్గురునీ దూరంగా పెట్టారు!**

ఆంధ్ర రాష్ట్రం నుంచి చెప్పుకో దగిన స్థాయి, స్థోమత కల్గిన నాయకు లెవరూ ఇప్పుడు కేంద్ర మంత్రి మండలిలో లేరు. కమాలుద్దీనను పిసిసి పేరుతో సాగనంపారు. పిసిసి అధ్యక్షత తనకు ఇష్టం లేని పెండ్లి క్రింద లెక్క అని, పైపెచ్చు ఆ పదవి గయ్యాళి భార్య చందంగా తన ప్రాణం వేపుక తింటున్నదని, తనను ఈ న్యూసెన్సు నుంచి రక్షించి, మళ్లీ కేంద్ర మంత్రిత్వం ఇప్పిస్తే గుట్టుగా కాపురం చేసుకొంటానని కమాలుద్దీన్ పదే పదే మొత్తు కొంటున్నారు. శాసన సభ ఎన్నికల నాటి నుంచి ఆయనే మార్పు కోసం పివి ముంగిట నిలబడి తపస్సు చేస్తున్నారు. కమాలుద్దీన్, పివికి అంతరంగికుడు, నమ్మినబంటు! అయినా ఆయన ఈ గోల ఏదో తన చెవికి రానట్లే నటిస్తున్నాడు.

కేంద్రంలో గుట్టుగా వుండిన తనను రాష్ట్రానికి పంపి, తన చేతి మీదుగా తెలుగు దేశానికి అధికారం ఇవ్వవలసిన దుర్గతి సంప్రాప్తింప జేసినందుకు పరిహారంగా మళ్లీ ఢిల్లీ పీఠంలో కాసింత చోటు ఇవ్వమని కోట్ల విజయ భాస్కర రెడ్డి కొంగ జపం చేస్తున్నారు. ఆయన తపననూ పివి చూడనట్లే నటించేశారు.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిది మరీ స్పెషల్ కేసు. గత నాలుగు న్నరేళ్లుగా ఎప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిగినా ఆయన పేరు విన్పడుతూనే వుంటుంది. కాని జాబితాలో మాత్రం వుండదు. పివి ఆయనతో పరాచి కాలాడుతు న్నట్లుంటుంది ఆ వరుస చూస్తుంటే. ఎప్పటి కప్పుడు నోటి కందినట్లే వుండి, చేతిలో నుంచే పదవీ ఫలం జారిపోవడం దురదృష్టం కాక మరేమిటి?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి గారిది కూడా సుదీర్ఘ నిరీక్షణే. ముఖ్య మంత్రిత్వం పరిత్యజించి నప్పటి నుంచి ఆయన పివి దయ కోసం ఎదురు చూస్తూనే వున్నారు. కానీ ఫలితం కన్పించడం లేదు.

ప్రజలలో కాని, పార్టీలో కాని యాక్టివ్‌గా వున్న ఈ ముగ్గురు నాయకులనూ దూరంగా పెట్టి వినోదించడంలో పివి అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. రాష్ట్రంలో తెలుగు దేశం అధికారంలో వుంది. ఆరు నెలల క్రితం ఎదురైన ఘోర పరాజయ పరాభవం నుంచి ఏ కాంగ్రెస్ వాదీ తేరుకోలేక పోతున్నాడు. పార్టీ



యంత్రాంగం యావత్తూ నిర్వీర్యమై పోయి వుంది. పార్లమెంట్ ఎన్నికల లోపల ఆ నిద్రాణ స్థితి నుంచి పార్టీని తట్టి లేపాలంటే చురుకు [illegible]

కొరవ 7 పేజీలో


స్థాపితం : 1985

# విజయ లేబొరేటరి

దశమ వార్షికోత్సవ సందర్భంగా

అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు

మీ ఆదరాభిమానాలు ఆకాంక్షించు

డా॥ యం. పెంచలరెడ్డి, యం.డి., డి.సి.పి.,
రోగనిర్ధారణ శాస్త్రవేత్త

16-726, శంకరాగ్రహారం, నెల్లూరు - 524001. ఫోన్: (0861) 24405

Shanti Ads, Nlr.

# ఎప్పటికీ మరుపురాని మహోమనీషి రంగాగారు!



ఆచార్య రంగా గారి మరణ వార్త వింటే, గుండె నెవరో చెయ్యి పెట్టి పిండినంత బాధ కల్గింది; ఇది అబద్ధం. ఆయన బ్రతికే వున్నారని ఎవరైనా వచ్చి చెప్తారన్న ఆశతో ఎదురు చూడా లన్పించింది. రంగా గారి అస్తమయం ఆంధ్ర దేశానికి, అఖిలాంధ్ర రైతాంగానికి ఎంత ఆశని పాతమో - జమీన్‌రైతుకు వ్యక్తిగతంగా అంతకు రెట్టింపు బాధ, ఆవేదన! రంగా గారు, జమీన్‌రైతు వేరు వేరు కాదు; జమీన్‌రైతు కుటుంబంలో ఆయనొక సభ్యుడు; పత్రిక స్థాపన నుంచి వజ్రోత్సవం వరకు అరవయ్యేళ్ల పాటు నిరంతరాయంగా కొనసాగిన సజీవ అనుబంధం అది. రామానాయుడు గారి మరణం తర్వాత, గత ముప్ఫయ్ ఏళ్లుగా జమీన్‌రైతుకు పెద్ద దిక్కు రంగాగారే. పత్రిక ప్రారంభం నుంచి, అనారోగ్యం పాలయ్యేంత వరకు రంగా గారు చదవని సంచికంటూ లేదు. పత్రికలో వచ్చే వార్తలు, వ్యాఖ్యల పై తన అభిప్రాయాలను కుండ బద్దలు కొట్టినట్లు వ్రాసేవారు. ఆయన నుంచి కార్డు అందుకున్న ప్రతిసారీ, ఆత్మీయతతో మనసు పులకరించేది. ప్రతి కార్డులోనూ ఆయన రామానాయుడి గారి ప్రస్తావన తెచ్చేవారు. వార్త నచ్చకుంటే సున్నితంగా మందలించేవారు; నచ్చితే ఆత్మీయతతో అభినందించే వారు. జమీన్‌రైతు ప్రారంభ సందర్భం, రజతోత్సవం, స్వర్ణోత్సవం, వజ్రోత్సవాలు నాలుగింటిలోనూ ఆయన పాల్గొన్నారు. తన రచన లన్నింటిలో జమీన్‌రైతు ప్రస్తావన మర్చిపోయే వారు కాదు. ఎప్పుడు ఏ సందర్భం వచ్చినా తాను జమీన్‌రైతు కుటుంబీకుడ్నని సగర్వంగా చెప్పుకునే వారు. ఈ పత్రికకు నామకరణం చేసిందీ ఆయనే. ప్రారంభంలో జమీన్‌దారీ రైతుగా వుండిన పేరును రంగా గారే జమీన్‌రైతుగా మార్చారు.

**డోలేంద్ర**

రామానాయుడి గారి పట్ల ఆయనకు గురుత్వం, శ్రీ రామమూర్తి గారి పట్ల పుత్ర వాత్సల్యం; ఆయన చివరి సారి జమీన్‌రైతు కార్యాలయం సందర్శించింది వజ్రోత్సవ సందర్భంలోనే! అప్పటికే క్షీణించి వుండిన రామమూర్తి గారి ఆరోగ్యం చూసి తల్లడిల్లి పోయారాయన. నా వయస్సులో మూడు భాగాలు లేని నువ్వు ఇంత ఆరోగ్యం చెడ గొట్టుకుంటే ఎట్లా అని మందలించారు. నీ ఆరోగ్యం చెడితే జమీన్‌రైతు పత్రిక నడిపే దెవరు అని ఆవేదన పడ్డారు. జమీన్‌రైతు ఆవరణంలో రామానాయుడి గారి విగ్రహం ఆవిష్కరింప బడిందని తెలిసి ఎంత సంతోష పడ్డారో చెప్పలేము.

రంగా గారికి మా పట్ల ఇంత అనురాగానికి, ఆసక్తికి, ఆత్మీయతకు కారణం - తనను ప్రభుత్వోద్యోగం నుంచి ప్రజా జీవితంలోకి రప్పించింది జమీన్‌రైతు స్థాపకులు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారు కావడమే.

మద్రాసు పచ్చయప్ప కాలేజీలో ప్రొఫెసర్‌గా వుండిన రంగా గారిని పలు మార్లు కలిసి, రైతులు బాధలు విన్పించి, మనసు కరిగింపజేసి, జనంలోకి తెచ్చినవారు రామానాయుడు గారు. స్వర్ణోత్సవ సంచికలో రంగా గారే వ్రాసుకున్నారు - "నాయుడు గారు వచ్చినారొక ప్రొద్దుట, అంత యెర్రటి

కొరవ 10 పేజీలో


**SHRIMP FEED PLANT**

**FOR SALE**

6 TONNES PER DAY

180 H.P. CONNECTED POWER - NEAR NELLORE IN GOOD RUNNING CONDITION.

CONTACT: BOX. NO.
EENADU, TIRUPATHI


రొట్టెల పండుగలో అన్నీ ఇబ్బందులే!

## మహిళల శాపనార్థాలకు వక్ఫ్ అధికారులు హడలిపోయారు!

ఈ యేడాది బారా షహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగను 10, 11, 12 తేదీల్లో దేశ వ్యాప్తంగా తరలి వచ్చిన హిందూ - ముస్లిం సోదరులు జరుపుకున్నారు. మూడు రోజుల పాటు పండుగను నిర్వహించడంతో జనం పల్చ బడ్డట్లు కన్పించినా 4 లక్షలకు పైగా భక్తులు పాల్గొని సమైక్యతకు ప్రతీకగా నిల్చే పండుగకు వన్నె తెచ్చారు. దర్గా కమిటీ రద్దయి పోవడంతో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాట్లు అత్యంత పేలవంగా జరిగాయి. నెల్లూరు చెరువులో గత నెల కురిసిన వర్షాలకు నీళ్లు ఉండబట్టి సరిపోయింది గాని లేకుంటే మహిళలు పెట్టే శాపనార్థాలకు వక్ఫ్‌బోర్డ్ కార్యదర్శి భస్మమై పోయేవారు. హుండీలోని లక్షలాది రూపాయలు పట్టు కెళ్లను ఇక్కడకు వచ్చిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యదర్శి సిద్దిక్ జనం విమర్శలు తట్టుకోలేక అప్పటి కప్పుడే పదుల సంఖ్యలో షామియానాలు వేయించారు. పండుగ ప్రాముఖ్యత, ప్రజా వెల్లువ గూర్చి రాష్ట్ర కమిటీకి సరియైన సమాచారం అందించడంలో విఫలమైన జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్‌పెక్టర్ అహ్మద్‌ను బాధ్యుడిని చేసి సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పి, ఏర్పాట్లలో విఫలతను స్వయంగా ఒప్పుకొన్నారాయన. వచ్చే యేడాదికి దర్గా వద్ద శాశ్వత షెడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని ఆవేశంగా చెప్పారు. ఈ మాట మీద ఆయన ఏ మాత్రం నిలబడతారో వేచి చూడాలి. మునిసిపాలిటీ ఏర్పాటు చేసిన మంచి నీటి స్టాల్స్‌లో తరచూ మంచి నీటి కొరత ఏర్పడింది. శానిటరీ సిబ్బంది తిరిగ్గా కూర్చొని కబుర్లాడు కొంటుండినారు. పోలీస్ శాఖ మాత్రం సమర్థ వంతంగా పనిచేసింది. టౌన్ బస్సుల వారు యథాతథంగా ఛార్జీలను పెంచేసినా ఆర్టీసీ తీసుకొన్న చర్య లేమిటో తెలియదు. యేడాది కేడాది భక్తుల కోర్కెలు పలు పలు విధాలుగా మారుతున్నాయి. కొత్త రొట్టెలు పుట్టుకు వచ్చేటట్లు చేస్తున్నాయి. అటువంటివే ఎంసెట్ రొట్టెలు, సౌదీ, కువైట్ ప్రయాణపు రొట్టెలు.

### సుబ్బరామరెడ్డి పట్టుదలతో బైపాస్ రోడ్డుకు నిధులు!

తెలుగుదేశం అంతః పుర రాజకీయాల్లో మునిగి తేలుతున్న

**నెల్లూరు సంగతులు**

ఎమ్మెల్యే రమేష్ రెడ్డికి ఈ మధ్య తీరుబాటే లేకుండా పోయింది. గెలుపుకు ముందు చేసిన వాగ్దానాలు గుర్తు లేకుండా పోయినా, మళ్లీ కలదెలుసు కొన్నట్లుంది. టౌన్ ప్రజల సమస్యలను ఇక నుండి వారి వద్దకే నేరుగా వెళ్లి తెలుసు కొంటానని 11 తేది పత్రికల వాళ్లను పిలిచి చెప్పారు. దీనికోసం జూన్ మూడవ వారం నుంచి పాద యాత్రలు నిర్వహిస్తాడట. ఇక నుండి వారంలో మూడు రోజులు పాద యాత్రల కార్యక్రమాన్ని రూపొందించు కొన్నట్లు చెప్పారాయన. టౌన్‌లో ఎక్స్‌టర్నల్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి 38 కోట్ల రూపాయల నిధులను పార్లమెంటు సభ్యుడు మాగుంట సుబ్బరామ రెడ్డి పట్టు బట్టి కేంద్ర ప్రభుత్వం వద్ద నుంచి ఇప్పించినట్లు తెలిపారు. ఫోర్ లైన్ సిమెంట్ రోడ్డుకు 17 కోట్లు మంజూరయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వాటా చెల్లించగానే పనులు మొదలవు తాయని చెప్పారు. హడ్కో నిధుల నెల్లూరు మునిసిపాలిటీకి

కొరవ 10 పేజీలో


**శ్రద్ధాంజలి**



మా స్కూలు మాజీ ప్రెసిడెంటు, మా స్కూలు అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన

**శ్రీ ఆనం వెంకట రెడ్డి గారి**

పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

హెడ్మాస్టర్, అధ్యాపక మరియు అధ్యాపకేతరసిబ్బంది

**వి.ఆర్. హైస్కూలు, నెల్లూరు**



**శ్రద్ధాంజలి**



ఎప్పుడూ ఎవర్నీ అనుకరించని
ఎప్పుడూ ఎవరికీ తలవంచని ప్రజానాయకుడు

**ఆనం వెంకటరెడ్డి గారు**

పరమపదించడంమాకుతీరనిలోటు
వారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థిస్తున్నాను.

**స్వయంపాకుల శ్రీనివాసులు**

# RATNAM COACHING CENTRE

14/46-A, HARANATHA PURAM, NELLORE-4.
Ph:25473 - 23602 - 25494.

# CONGRATULATIONS

## TO OUR STUDENT

## P.T. KOMALA

H.T.No.930114.(MEDICAL)

## WHO GOT

## STATE 4th RANK



## IN EAMCET - 1995.

**DIRECTOR**

ROOPA ADS, Ph:25885

# ఎమ్‌సెట్‌లోనే కాదు - ఐఐటిలోనూ మా చిన్నారులు ర్యాంకులు సృష్టించారు!



I.I.T.
**63**
ర్యాంక్
**SK. KHALEEL**

(ఎమ్‌సెట్‌లోనూ 22 ర్యాంక్, H.T. No. 445996)

నారాయణ రెసిడెన్షియల్ కాలేజిలో
విద్యనభ్యసించి, ఇటు ఎమ్‌సెట్‌లో,
అటు ఐఐటిలో కూడా ర్యాంకులు
పొందిన ఈ ఇద్దరు విద్యార్థులకు
మా హార్దిక శుభాకాంక్షలు

I.I.T.
**164**
ర్యాంక్
**V.AMARMALLIK**



(ఎమ్‌సెట్‌లోనూ 36 ర్యాంక్, H.T. No. 442176)

**1995 EAMCET లో మా వద్ద శిక్షణ పొంది రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు పొందిన విద్యార్థిలకు మా అభినందనలు**

## ENGINEERING



వై. రామకృష్ణ
3rd Rank



ఎస్. మారుతి రామ్
4th Rank

## N నారాయణ కోచింగ్ సెంటర్

హరనాథపురం నెల్లూరు - 524003 ఫోన్:31118



బి. శశిధరరెడ్డి
39th Rank



ఎస్. కిరణ్
44th Rank



ఆర్.కృష్ణ మోహనరాజు
40th Rank



కె. జలీల్ అహమ్మద్
37th Rank

ఇంజనీరింగ్

బి. మురళీధర్‌బాబు
32nd Rank

## MEDICAL



ఎస్.ఎ. సాయికిరణ్
8th Rank

**1996 EAMCET మెడికల్, ఇంజనీరింగ్ లాంగ్‌టర్మ్ కోచింగ్ క్లాసులు త్వరలో ప్రారంభం.**

| మొదటి బ్యాచ్ | రెండవ బ్యాచ్ |
|---|---|
| 12.8.1995 | 9.11.1995 |

**ఇంటెన్సివ్ కోచింగ్ కూడా వుంది. వివరాలకు 30.6.1995 నుండి స్వయముగా సంప్రదించండి!**

### N నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

నారాయణ నగర్ బ్రహ్మదేవం, నెల్లూరు. ఫోను: 3118

### N నారాయణ రెసిడెన్షియల్ మహిళా కళాశాల

నారాయణ ఎస్టేట్స్, చింతారెడ్డిపాళెం, నెల్లూరు. ఫోను: 3118

M.P.C / Bi.P.C  Boys: EM / TM  Girls: EM Only  క్లాసులు ప్రారంభం: 30.6.95

### N నారాయణ రెసిడెన్షియల్ హైస్కూల్

Ph:31118

హైస్కూలు క్లాసులు ప్రారంభం: 19.6.95

**1994 EAMCET నందు ఉత్తమ ర్యాంకులు సాధించిన మా కోచింగ్ సెంటర్ విద్యార్థినీ విద్యార్థులు**



# నెల్లూరు ముచ్చట్లు

## విమర్శకుడు

### పదవ తరగతి పరీక్షా ఫలితాలు

పరీక్షా ఫలితాలు ఇప్పటికి మాకు అందినంత వరకు ఇస్తున్నాము. బ్రాకెట్లలోనివి ఫస్ట్ క్లాసులు.

| స్కూల్ | పరీక్షకు హాజరైన వారు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| నెల్లూరు | | | |
| మాడరన్ | 16 | [illegible] | 100% |
| ఎస్.ఆర్. | [illegible] | 30 (30) | 100% |
| బాలాజీ విద్యాలయం | 26 | 26 (26) | 100% |
| రత్నం | 126 | 125 (108) | 99% |
| సి.వి.రామన్ | 78 | 76 (65) | 98% |
| నారాయణ | 67 | 65 (60) | 97% |
| స్వామిదాస్ | 103 | 101 (84) | 98% |
| నేతాజీ | 24 | 22 (14) | 98% |
| శాంతినికేతన్ | 56 | 52 (31) | 93% |
| సెంట్‌జోసఫ్ బాలికలు | 119 | 98 (60) | 82% |
| మాడల్ హైస్కూల్, మూలాపేట | 101 | 81 (56) | 81% |
| సెంట్ పీటర్స్ | 198 | 145 (100) | 73% |
| మాడల్ స్కూల్, సంతపేట | 122 | 86 (62) | 71% |
| బి.వి.నగర్ హైస్కూల్ | 78 | 46 (32) | 66% |
| కస్తూరిదేవి హైస్కూల్ | 110 | 65 (37) | 57% |
| సి.ఎ.ఎం. | 206 | 120 (66) | 58% |
| వి.ఆర్.సి. | 180 | 96 (75) | 54% |
| ఎ.ఎస్.ఆర్.ఎమ్. | | 27 (12) | 52% |
| ఆర్.ఎస్.ఆర్. | 126 | 62 (31) | 49% |
| జండావీధి | 94 | 28 (16) | 30% |
| ఇతర స్కూళ్లు | | | |
| వివేకానంద | 45 | 42 (27) | 93% |
| గ్రిద్దలూరు | 32 | 26 (4) | 81% |
| వున్నత పాఠశాల, కావలి. జి.ప. | 81 | 60 (29) | 74% |
| తలుపూరు | 33 | 19 (9) | 58% |
| కలిచేడు | 65 | 29 (11) | 45% |
| ఇనమడుగు హైస్కూల్ | 64 | 20 (11) | 32% |

### నందమూరి తనయుడి నెల్లూరు ఆర్భాటం

ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు గారి తనయుడు నందమూరి రామకృష్ణ మొన్న 14 తేది నెల్లూరు వచ్చారు. తమ తల్లి స్వర్గీయ బసవ తారకం స్మారకంగా మెక్లిన్స్ క్లబ్‌లో నిర్వహించిన టెన్నిస్ పోటీల బహుమతి ప్రదానానికి విచ్చేశా రాయన. అదే సందర్భంలో, నర్తకి సెంటర్‌లో ఏర్పాటు చేసిన బసవ తారకం కటౌట్‌ను ఆవిష్కరించారు.

ఎన్టీఆర్ కుమారుల రాకపోకలు ఇది వరకైతే వార్తే కాదు. కానీ వారి ఇంట్లో జరుగుతున్న అంతఃపుర రాజకీయ సమరం ఈ పర్యటనలకూ వార్తా ప్రాధాన్యతను సంతరింప జేస్తున్నాయి. రామకృష్ణ ఉపన్యాసాలు, ప్రకటనలు కూడా రాజకీయ కలకలం సృష్టించేవిగా వుండడం గమనార్హం.

తమ తండ్రికి రాజకీయ వారసత్వం తమ పెద్దన్నయ్య హరికృష్ణదేనని తడుము కోకుండా చెప్పారు నందమూరి తనయుడు. లక్ష్మీపార్వతి ప్రాబల్యాన్ని పరోక్షంగా నిరసించాడు. నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ టి. రమేష్ రెడ్డి తమ ఇంటిలో ఒకడుగా వుంటాడని, అతడికి తమ వద్ద లేదా తమ తండ్రి వద్ద పలుకుబడి తగ్గే సమస్య లేదని, [illegible]ంగా జరిగే దుష్ప్రచారాలు నమ్మ[illegible] చెప్పారు.

రమేష్ రెడ్డి రాజకీయం ఇప్పుడు ఎన్టీఆర్ కుమారుల చుట్టూ తిరుగుతూంది. లక్ష్మీపార్వతి వ్యతిరేక కూటమిలో కీలక పాత్ర ధరిస్తున్నా రాయన. జిల్లాలో మరే ఎమ్మెల్యే కూడా ఇంత బహిరంగంగా, చొరవగా అంతఃపుర రాజకీయాలలో తల దూర్చడం లేదు. ఆ సాహసం రమేష్ రెడ్డి ఒక్కడే చేశాడు. దీని ప్రభావం అతడి భవిష్యత్ పై ఎట్లా వుంటుం దన్నది ప్రశ్నార్థకం. రమేష్ రెడ్డిలో మాత్రం ఆ భయం కన్పించడం లేదు. లక్ష్మీపార్వతి ఇంటి తలుపులు మూసుకొని పోయినా లెక్క చేయడం లేదు.

అంత స్వతంత్రించి నిర్ణయం తీసుకోవడంతో రమేష్ రెడ్డి ఇప్పుడు జిల్లా రాజకీయాలలో ఒంటరి వాడై పోయాడు. ఇతర తెలుగు నాయకులు లేదా ఎమ్మెల్యేలు రమేష్ రెడ్డితో కలిసి తిరగడానికి భయ పడుతున్నారు. జిల్లా తెలుగు దేశం కమిటీలో గాని, ఇతరత్రా జరిగిన పదవుల పంపకంలో కాని, రమేష్ రెడ్డికి కోటా లభించలేదు. ఇది తాత్కాలిక నష్టమే అయినా, భవిష్యత్‌లో దీన్ని పూడ్చుకో గలుగుతానన్న ధీమా వుంది రమేష్ రెడ్డిలో! రాజకీయాలలో ఎవరి వాత కాలెట్లా మారుతా[ందో] వూహించలేము కదా?



మద్రాసు, కె. బాలకృష్ణారెడ్డి కుమారుడు నవీన్, సరిత వీరి పెండ్లి 31 తేది నెల్లూ[రు] టిటిడిలో జరిగింది.

### సంజీవరెడ్డి మనస్తాపం

రెండు వారాల క్రితం డి[సిసి] అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవ రెడ్డి [గా]రి తాజా రాజకీయ పోకడల [పై] జమీన్‌రైతులో ప్రచురించిన వ్యాఖ్య[లు] ఆయనకు మనస్తాపం కలి[గించి]నట్లున్నాయి. తనకు, జనార్దన రె[డ్డికి] మధ్య విబేధాలు లేవని, ఎడం ఏర్ప[డ]డానికి మధ్యలో చెవులు మారిన వా[రే] కారణమని, తన రాజకీయ పోకడల[లో] మాత్రం ఏ మార్పు లేదని వివ[రణ] ఇచ్చారు సంజీవ రెడ్డి గారు.

మా వ్యాఖ్య సంజీవ రెడ్డి [గారిని] వ్యక్తిగతంగా కష్ట పెట్ట[...]

కొరవ 6B పేజి


# వెంకన్నకు నివాళి



తను నమ్మిన విధానాలకు కట్టుబడే
ముక్కుసూటి మనిషి, ఆప్యాయంగా పలుకరించే

## ఆనం వెంకటరెడ్డి గారి

మరణం మాకు తీరని లోటు,
వారికి నివాళి అర్పిస్తూ,
వారి కుటుంబానికి మా సానుభూతి
తెలియజేస్తున్నాము

## తూపిలి రాధయ్య

RKT ఫిల్లింగ్ స్టేషన్
I.O.C. డీలర్
సుబేదారుపేట, నెల్లూరు

# తెలుగు సేవ దండగైంది- జయప్రద!

"ఎన్నికల సమయంలో వాడ వాడలా తిరిగి 'తెలుగు దేశం' తరఫున ఎంత ప్రచారం చేశానో అందరికీ తెలుసండీ. ఇందు కోసం రెండు మూడు సినిమాలను కూడా వదులు కున్నాను" అంటూ నిట్టూర్చింది జయప్రద. అంతా బూడిదలో పోసిన పన్నీరు చందమై పోయిందన్నట్టుందింది ఆమె నిట్టూర్పు. మోహన్ బాబు ఎంపి అయిన సందర్భంగా వచ్చింది ప్రస్తావన. 'ఇక పాలిటిక్స్ ఎందుకు లెండి. మా ఫామిలీ, నా సినిమాల మీద దృష్టి కేంద్రీకరిస్తే చాలు' అందామె.

## లెక్కలతో కుస్తీ

50 లక్షల బడ్జెట్‌లో తీసే చిత్రానికి 8 శాతం పన్ను వర్తిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇటీవల ప్రకటించారు. బాగానే వుంది. కాని, ఇప్పుడు తయారయ్యే చిత్రాల బడ్జెట్ అంతా కోటి రూపాయలతోనే. యాభై లక్షలలోగా ఎవరు ఎలా సినిమా తీయడానికి వీలవుతుంది? యాభై లక్షలలోనే ఖర్చయినట్లు లెక్కల్లో మతలబు చేయడానికి వీలవుతుందా అని కొందరు నిర్మాతలు బుర్రలు వేడెక్కించు కుంటున్నారు. తలచుకుంటే కానిదేముంది?

## "సింహగర్జన"

కృష్ణంరాజు తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభి నయం

# సినిమా...

నిర్వహించిన "సింహగర్జన" చిత్రం ఈ నెలాఖరులోగా విడుదలవవచ్చు.

## మంచి కథ అడగరేమి- సిల్క్‌స్మిత!

ఎ.వి.ఎం. స్టూడియో 5వ ఫ్లోర్‌లో డాన్స్ సెట్‌లో లైటింగ్ ఏర్పాటు జరుగు తోంది. ఆ ఫ్లోర్ బయట సిల్క్ స్మిత కూర్చుని తాపీగా ఏదో తెలుగు నవల చదువు తోంది. పక్కన స్టూల్ మీద మరి కొన్ని పుస్తకాలు ఉన్నాయి "ఏమిటండీ ఇన్ని నవలలు! ఈ అలవాటు ఎప్పట్నుంచి?" అని అడిగాను. "ఇటీవల ఏలూరు, అక్కడ్నుంచి విజయవాడ వెళ్లాను. కనిపించిన చోటల్లా ఈ నవలలు కొన్నాను. ఇప్పుడిదో కొత్త కాలక్షేపం. అంతే కాదు, ఈ వేళో రేపు ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు చక్కని కథల కోసం వెతుక్కుంటున్నారు కదా? మంచి నవల ఏదైనా చదివా ననుకోండి - అది బాగుందని వాళ్ళతో చెప్పడానికి వీలవుతుంది కదా? అందుకే తీరిక ఉన్నప్పుడల్లా విపరీతంగా తెగ చదివేస్తున్నాను. కాని, ఇంత వరకు సినిమా తీయడానికి తగ్గ నవల ఒకటైనా దొరికి చావలేదండి. ముున్ముందు దొరుకు తుందేమో. అసలు ఏ నిర్మాత కూడా ఇంత వరకు మంచి కథ సజెస్ట్ చేయమని నన్ను అడగ లేదనుకోండి" అంటూ నవ్వింది.

# మీనా బరువు అర్జున్ మోయలేడా!

ఏమైనా మార్పు కనిపిస్తోందా? అని ఇటీవల చాలా మందిని అడుగు తూంది మీనా. విషయ మేమిటని వాకబు చేస్తే "సెంగాట్టై" అనే తమిళ చిత్రం షూటింగ్‌లో మీనాను హీరో ఎత్తుకునే దృశ్యంలో అర్జున్ చాలా ఆపసోపాలు పడిపోయాడట. "ఏమిటి మీనా? మరి ఇంత బరువా? నా వంటి జబ్బ పుష్టి గల వాడికే ఇంత కష్టమైతే, ఇతర హీరోలు నిన్ను ఎత్తు కోవలసి వస్తే ఎలా? కాస్త తగ్గు?" అన్నారట. అంతే, ఆ మర్నాటి నుంచి మీనా తిండి తగ్గించిందట" ఇప్పుడు చాలా నాజూకుగా ఉన్నా కదా?" అంది మీనా నవ్వుతూ.

## నిద్రించేతీరు

మీనా: నిద్ర ముంచుకొస్తే, అప్పుడు ఏ డ్రస్‌లో ఉన్నానో అలాగే మంచం మీద పడిపోతా. ఇట్టే నిద్రా దేవత ఒడిలో ఒరిగిపోతా. పలుసార్లు మా సోఫాలోనూ నిద్రించడం కద్దు.

నరేష్: కాటన్ లుంగీ. ముఖం మీద ఏదైనా కాస్త వెలుగు పడినా నిద్ర రాదు. ఇంత వరకు నిద్ర పోయే ముందు పాటలు వినే అలవాటుండేది. ఇప్పుడు మా నవీన్ ఇంటర్నేషనల్ హోటల్ గురించి ఆలోచనలే.

హరీష్: ఏదైనా పత్రిక చేతబట్టితే చాలు - నాకు కనురెప్పలు

# కబుర్లు

బరువెక్కుతాయి. గదిలో ఎక్కడైనా డిమ్‌లైట్ వెలుగు తూండాల్సిందే.

సిల్క్‌స్మిత: హాఫ్ పాంట్, స్లీవ్ లెస్ టాప్ తొడుక్కుంటాను. కాళ్ళు కాస్త ఎత్తుగా ఉండడానికి తప్పని సరిగా దిండు ఉండాల్సిందే.

సురేష్: నాకు హంస తూలికా తల్పం అక్కర్లేదు. ఎక్కడంటే అక్కడ పడుకొని నిద్రపోగలను.

## కుష్వంత్‌ను వెర్రెక్కిస్తున్న మద్రాసు అందాలు!

ఇటీవల ప్రముఖ పాత్రికేయుడు, రచయిత కుష్వంత్ సింగ్ తరచు మద్రాసుకు వచ్చి వెళ్తున్నాడు. ఒక పత్రికా విలేఖరి "మద్రాసులో మీకు బాగా నచ్చినవి ఏవండి?" అని అయన్ని అడక్కుండా వుండ లేకపోయాడు. "ప్రధానంగా మూడు" అంటూ కుష్వంత్ సింగ్ ఇలా చెప్పాడు. "చక్కని పుస్తకాలు దొరికే మౌంట్ రోడ్‌లోని హిగిన్ బాదమ్స్ బుక్ స్టాల్; రెండోది మెరీనా బీచ్; ఈ రెండూ నా కళ్ళారా చూశాను. మూడవది సినిమాలలో, ఫొటోలలో నేను చూసి ముగ్ధుడ్నయిన వనిత. నల్లగా ఉన్న కె.ఆర్. విజయ సహజ సౌందర్యవతి" అంటూ నవ్వాడు. [illegible] ముసలి బోడులైనా తలపులు [illegible]!

# అభిమాన సంఘం వద్దు- అరవిందస్వామి!

కర్నూలు నుంచి ముగ్గురు యువకులు "బొంబాయి" ఫేమ్ అరవింద స్వామిని ఇటీవల కలుసు కున్నారు. "మీరు అనుమతిస్తే మీ పేరున మా ఊళ్లో మీ అభిమాన సంఘమొకటి పెట్టాలని ఉంది" అన్నారట వాళ్ళు. "మీరేం చేస్తుంటారు?" అని అరవింద స్వామి అడిగారు "ఇప్పుడే చదువులు పూర్తి చేశాం. ఇక ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయాలి. ఈలోగా ఖాళీగా ఉండట మెందుకని మీ అభిమాన సంఘాన్ని పెట్టుకో దలిచాం. మా ఊళ్ళో మీరు నటించిన 'బొంబాయి' చిత్రం చాలా బాగా ఆడుతోంది" అన్నారట వాళ్ళు. "చదువుకుని నిరుద్యోగులుగా ఉన్నారా? అభిమాన సంఘం పెట్టుకోడానికి బదులు ఉద్యోగాల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేయ వచ్చుగా? నేడు దేశ పరిస్థితులు ఎలా ఉన్నాయో ఆలోచించారా? అభిమాన మనేది మీ మనస్సులో ఉంటే చాలు. థియేటర్ ముందు నా కటౌట్ పెట్టి పూల మాల వేయకుండానే మీ ఊళ్ళో బొంబాయి చిత్రం బాగా ఆడు తోందన్నారు కదా? ఎందుకు అంత బాగా ఆడుతోంది? దాన్ని అందర్నీ ఆకర్షించే విధంగా డైరక్టర్ మణి రత్నం రూపొందించారు గనుక. అంచేత అభిమాన సంఘం పేరిట మీ అమూల్యమైన కాలాన్ని వృథా [illegible] కుండా ఉద్యోగాల కోసం

కొరవ 11 పేజీలో




సంతాపం

నిష్కపటి, నిర్మొగమాటస్తుడు,
తలవంచని రాజకీయ యోధుడు,
మాకు అత్యంత ఆప్తుడు

ఆనం వెంకట రెడ్డి గారి

మరణం మాకు తీరని లోటు,
వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ,
వారి కుటుంబానికి మా సానుభూతి
తెలియజేస్తున్నాము

నూనె ఆదిశేషయ్య & సన్స్
నెల్లూరు

# N నారాయణ కోచింగ్ సెంటర్

హరనాథపురం, నెల్లూరు. ఫోను: 31118

## 1995 EAMCET నందు రాష్ట్ర స్థాయిలో మా విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ర్యాంకులు



**3RD RANK** ఇంజనీరింగ్

వై. రామకృష్ణ H.T. No. 417424



**4TH RANK** ఇంజనీరింగ్

ఎన్. మారుతీరామ్ H.T. No. 446221



**8TH RANK** మెడికల్

ఎన్.ఎ. సాయికిరణ్ H.T. No. 927121

పై విద్యార్థులు మా రెసిడెన్షియల్ కాలేజి స్టూడెంట్స్ అని సగర్వంగా తెలియజేస్తూ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేస్తున్నాము

## 1996 EAMCETనకు లాంగ్ టర్మ్ కోచింగ్ క్లాసులు ప్రారంభం

**మొదటి బ్యాచ్: 12-8-95** **రెండవ బ్యాచ్: 9-11-95**

సీటు కావలసినవారు రూ॥ 100/-, హాస్టలుకొరకు రూ॥ 1000/- M.O కాని D.D కాని పంపి రిజర్వు చేసుకొనవచ్చును. విద్యార్థినీ విద్యార్థులకు విడి విడిగా హాస్టలు వసతి కలదు.

Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (I) Ltd